ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 16, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- IV నంబరు --3

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 25

## THURSDAY, THE 16th MARCH, 2006

### 12 L.A. VI S. VOL-- IV No. - 3

### 25 - Phalgun, 1927 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా.(శ్రీమతి) కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఆరవ సమావేశము : ఇరవైఒకటవరోజు )**

**గురు వారము, మార్చి 16, 2006**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -1)

3. 2006–2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై

    గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పదవరోజు

    అభ్యర్థన నెం. **XXVI (26)** - ధర్మాదాయాల నిర్వహణ

    అభ్యర్థన నెం. **XL (40)** - ప్రభుత్వ రంగ సంస్థల

    అభ్యర్థన నెం. **XXXVI (36)** - పరిశ్రమలు, వాణిజ్యం

    అభ్యర్థన నెం. **XXXVII (37)** - పర్యటన, కళలు,సంస్కృతి

    అభ్యర్థన నెం. **XXXIX (39)** - సమాచార సాంకేతిక విజ్ఞానం,కమ్యూనికేషన్లు

    అభ్యర్థన నెం. **XXIX (29)** - అడవులు,శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం

    అభ్యర్థన నెం. **XX (20)** - కార్మిక, ఉపాధి

    (ప్రతిపాదించబడినవి)

4. సభా సమయము

**&&&&&&&**

# సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Dr. N. Janardhan Reddy garu and others regarding the misuse of public money by the ruling party representatives in collusion with contractors in the execution of irrigation projects in general and Nettampadu Project in particular is disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding the police attack ;on the intellectual in Osmania University Campus taking advantage of GO 72 issued in contravention of the spirit of Presidential Order, G.O. 610 and Girglani Commission Report is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding proposal of the Government to publish the textbooks at 40% extra cost through private publishers imposing heavy burden on the student community is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy garu and others regarding the proposal of the Government to entrust for printing of text books to private printing presses causing inconvenience to the common people is disallowed.

The Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Saheb and others regarding the issuance of GO 72 contrary to the Presidential Order and Six Point Formula and harassment of Telangana Intellectuals celebrating Holi by the Police in Osmania University Campus is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding unilateral decision of the Government in fixing the income limit for B.C reservations is disallowed.

The Adjournment Motion given notice of by Sri P. Sashidhar Reddy garu regarding the attitude of the Circle Inspector of Osmania University Campus is disallowed.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) :- అధ్యక్షా, 72 జి.ఓ. యొక్క దుష్ఫలితమే నిన్న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సంఘటన. పోలీసు అధికార యంత్రాంగం పెట్రేగిపోయి తెలంగాణా ప్రజానీకంపై దుశ్చర్యలకు పాల్పడ్డారు.

(అంతరాయం)

MR. SPEAKER: No placards. They are not allowed her. విజయరామారావు గారు వినండి. మీరు అడ్జర్‌మెంట్ మోషన్ ఇచ్చారు. డిజ్ అలౌ చేశాను. డిజ్ అలౌ చేసిన తరువాత మీరు సభలో మాట్లాడడానికి వేరే ప్రొవిజన్స్ ఉన్నాయి. వాటిని వినియోగించుకోండి. సమస్య పరిష్కార మార్గం ఆలోచిద్దాము. . We will sort out the matter.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) :- అధ్యక్షా, జి.ఓ.140 వల్ల రాష్ట్రంలో పాఠ్యపుస్తకాల ధరలు పెరిగిపోతాయి. పది రూపాయల విలువ చేసే పుస్తకం 20 రూపాయలు అవుతుంది.

(అంతరాయం)

డా. జి. విజయరామారావు :- అధ్యక్షా, 72 జి.ఓ. యొక్క దుష్ఫలితమే నిన్న ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన సంఘటన. పోలీసు అధికార యంత్రాంగం పెట్రేగిపోయి తెలంగాణా ప్రజానీకంపై దుశ్చర్యలకు పాల్పడ్డారు.

( టి.ఆర్.ఎస్. శాసన సభ్యులు శ్రీ ఎ.గోవిందనాయక్, డా. నగేష్, టి. హరీష్‌రావు, టి. పద్మారావు, ఈ. రాజేందర్ తదితరులు పోడియం వద్దకు వెళ్లారు.)

MR. SPEAKER: You have to give me notice. ముందు మీరు మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. The adjournment motion is disallowed. Now, question hour. No more on adjournment motion.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్):- అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్‌లో మా ప్రజానీకంపై విచక్షణారహితంగా పోలీసులు ప్రవర్తించారు. ఉస్మానియా యూనివర్శిటీలోకి ఎంటర్ కావాలంటే వైస్‌ఛాన్సిలర్ పర్మిషన్ తీసుకొని పోలీసులు ఎంటర్ కావాలి. వీరు నిన్న ఎవరి పర్మిషన్ తీసుకొని ఆ విధంగా ప్రవర్తించారో చెప్పాలి. నేను 1986వ సంవత్సరంలో ఆర్ట్స్ కాలేజీ ప్రెసిడెంట్‌గా పనిచేశాను. సి.ఐ. చంద్రశేఖర్ గారు విచక్షణా రహితంగా ప్రొఫెసర్స్‌ని హింసించారు. హోళీ పండుగ చేసుకొంటున్న వారిపై ఆ విధంగా ఎందుకు చేయాల్సి వచ్చింది?

MR. SPEAKER: Sasidhar Reddy garu you give me notice. You use the option available. Now, question hour.

SRI P. SASHIDHAR REDDY: You take the opinion of the opposition leaders.

MR. SPEAKER: This is not the way.

డా. జి. విజయరామారావు :- అధ్యక్షా, 72 జి.ఓ. యొక్క దుష్ఫలితమే నిన్న ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన సంఘటన. పోలీసు అధికార యంత్రాంగం పెట్రేగిపోయి తెలంగాణా ప్రజానీకంపై దుశ్చర్యలకు పాల్పడ్డారు.

MR. SPEAKER: This is not good. I am sorry. Nobody help you with this attitude. This is not good. You cannot compel here.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి :- అధ్యక్షా, సభలో హోం శాఖ మంత్రి గారు ఉన్నారు. ఆయనను ఈ విషయంపై స్పందించమనండి.

(అంతరాయం)

MR. SPEAKER: I will call the Minister and I will sort out. Otherwise, you give me notice under different rule and I will examine it. But, this kind of attitude is not allowed. Every issue is important. But, this is not good.

MR. SPEAKER: What did I tell you? ఈ రోజు ఇంకా చాలా ఎజండా చర్చకు రావాల్సి ఉంది. What more do you want on that?
ఉ.8.40

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇప్పు డు అడ్జౌర్నమెంటు మోషన్ చదివినప్పుడే విజయరామారావుగారు నేను మీకు చెప్పాను. ఇంకా ఏమి కావాలి మీకు. నేను మీరు లేవనెత్తిన సబ్జెక్టులోకి వెళ్లడం లేదు. ఆ సబ్జెక్టుని ఏ విధంగా చర్చించాలి చెబుతున్నాను. Nobody can help you if you behave in this way.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అవున నరసింహయ్యగారు టెక్స్టుబుక్స్ ఇస్యూ, మీరు జీరో అవర్లో రైజ్ చేయండి,

(అంతరాయం)

ఇప్పుడు ఉన్న స్టేట్మెంట్సుకే ప్రభుత్వం రెడీగా ఉన్నది. ఆ స్టేట్మెంట్సు ఎప్పుడు చేయాలి, డిస్కషన్ ఎప్పుడు పూర్తి కావాలి? ఈ విధంగా అయితే ఏలా జరుగుతుంది? ఐయామ్ సారీ.

(Interruptions)

Vijaya Rama Rao garu, you come and meet me and I will find a way out.

(Interruptions)

When I have assured you to find a way out what more do you want?

(Interruptions)

This is not done.

(Interruptions)

If you want a special discussion you give me a notice.

(Interruptions)

What do you want me to do?

(Interruptions)

Nobody can help you if this is the attitude. The House is adjourned for ten minutes.

(The House then adjourned at 8.43 A.M.)

**(సభ తిరిగి 10.26 నిమిషాలకు సమావేశమైనది.**
**గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

మిస్టర్ స్పీకర్ : విజయ రామారావు గారూ మనం ఒక గంట సేపు లోపల తమరు లేవదీసిన అంశం పై మాట్లాడటం జరిగింది.

(అంతరాయం )

( తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సభ్యులు స్పీకర్ పోడియంలోకి వచ్చి " తెలంగాణా మేధావులపై, విద్యావంతులపై పోలీసు జులుం నశించాలి. " అంటూ నినాదం చేయసాగారు. )

MR. SPEAKER: All the questions are postponed to a later date.

Short Notice Questions are postponed to tomorrow.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

**(అనుబంధము-1)**

(Continued interruptions)

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు ఈ విషయమై ఒక స్టేట్‌మెంట్ చేస్తామన్నారు. I request all the members to take their seats. The matter is resolved. మనం చాలా క్లియర్‌గా వివరంగా అన్ని విషయాలూ మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందన్న విషయంపై మినిష్టరుగారు స్టేటిమెంట్ చేస్తామన్నారు. వారు స్టేట్‌మెంట్ చేసిన తర్వాత మీకు అభ్యంతరాలుంటే మళ్లీ అడగండి.

( అంతరాయం )

ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు ఏమిటన్నది , వారు చేయబోయే స్టేట్‌మెంట్‌ను విన్న తర్వాత మీకు తెలుస్తుంది. అభ్యంతరాలుంటే అప్పుడు మీరు అడగండి. మంత్రి గారు చెప్పే స్టేట్‌మెంట్‌ను వింటే కదా, తమరికి వారు ఏమి యాక్షను తీసుకోబోతున్నారన్నది తెలిసేది. The Minister will make a statement. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందన్న విషయం మంత్రి గారు చెప్పే స్టేట్‌మెంటును వింటే తమకు తెలుస్తుంది. This is not good. అంతేగానీ స్టేమెంట్ చేయకూడదు అంటే ఎలా? This is not proper. Let the Government make a statement. ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలు ఏమిటి అన్నవి వారు చెప్పబోయే స్టేట్‌మెంట్ ద్వారా అందరికీ తెలుస్తాయి. (అంతరాయం ) మొత్తం హౌస్‌కు సంబంధించి ఆవేదన మీరు మాకు తెలిపారు. ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు స్టేట్‌మెంట్ ద్వారా మంత్రి గారు తెలుపుతారు. వినండి.

(అంతరాయం )

DR. G.VIJAYA RAMA RAO: We are demanding the suspension of the C.I., Sir.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, నిన్న ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన సంఘటనలపైన తెలిసిన ఆ గంట నుంచే విచారణ ప్రారంభించాము. విచారణ చేస్తున్నారు. నేను విచారణ జరిపిస్తున్నాను. ఏ విధమైన చర్యలు తీసుకోవాలన్న దానిని

గూర్చి నేను వెంటనే తగిన యాక్షను తీసుకోవడానికి ఏర్పాటు చేస్తున్నాను. దానికి సంబంధించిన స్టేట్‌మెంట్‌ను నేను సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించిన తర్వాత వెంటనే, అంటే రేపు ప్రొద్దున ఇక్కడ స్టేట్‌మెంట్ చేస్తాను.

MR.SPEAKER: Members are requested to go back to their seats. స్టేట్‌మెంట్‌లో వివరాలు సేకరించిన తర్వాతనే ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని మంత్రి గారు చెప్పారు.
ఉ.10.30

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): అధ్యక్షా, నిన్న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సంఘటనను నేను కూడా టి.వి.లో చూశాను. ప్రభుత్వం ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు సభలో లేరు. హోంమినిస్టర్‌గారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఇక్కడే ఉన్నారు. ఇప్పుడే కాదు, ఎప్పటినుండో అక్కడ హోలీ కల్చర్‌ను ప్రమోట్‌చేయటం కోసం హోలీ జరుపుకోవటం చూస్తున్నాము. స్థానికంగా ఉండే తెలుగువారిలో కల్చర్‌పోతోంది, కల్చర్‌ను ప్రమోట్ చేసుకోవాలని, ప్రొటెక్ట్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో హోలీ జరుపుకుంటుంటే పోలీసులువెళ్లి అకారణంగా దౌర్జన్యంచేయటం చాలా బాధాకరం. ప్రొవొకేషన్ లేకుండా, గొడవ లేకుండా ఇలాంటివి చేయటం చాలా బాధాకరం. పట్టింపులకు, పంతాలకు పోవద్దని మంత్రిగారిని గవర్నమెంట్‌ను కోరుతున్నాను. బాధ్యులను ఇమ్మీడియెట్‌గా సస్పెండ్‌చేసి తరువాత ఎంక్వైరీచేస్తే బాగుంటుంది. ఆవిధంగా చేయకుండా లేనిపోని సమస్యలు తెచ్చుకోవటం సరికాదని నా అభిప్రాయం. చాలా సమయం వృథా అవుతోంది. ప్రైమాఫేసీ చూసినా తప్పుచేశారని చాలా క్లియర్‌గా ఎస్టాబ్లిష్ అయినది. టి.వి.లో చూశాను, ప్రొవొకేషన్ లేకుండానే జరిగింది. సస్పెండ్‌చేసి ఎంక్వైరీ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. SPEAKER: Government has come forward to make a statement.

డా. జి. విజయరామారావు: హోలీ పండుగ ఆడుకోవటం, జరుపుకోవటం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో జరుగుతున్నదే. ఇది దేశం అంతటా ఉన్న సంస్కృతి. తెలంగాణాలోని ఉస్మానియా యూనివర్సిటీలో శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లలేదు. అక్కడ శాంతికి భంగం వాటిల్లే విధంగా హోలీ పండుగ జరుపుకోలేదు. ఉస్మానియా యూనివర్సిటీలో పాఠాలు చెప్పే ప్రొఫెసర్స్, విద్యార్థులు కొంతమంది, మాజీ శాసనసభ్యులు మొదలగువారందరూ కలసి హోలీ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా వారిపైన అమానుషంగా ప్రవర్తించటం పోలీసు జులుం ప్రదర్శించటం తప్ప మరొకటి కాదు. స్పీకర్‌గారూ, మీరు కూడా హోలీ పండుగ జరుపుకున్నారు. మీరేకాక ప్రతిపక్ష నాయకులు కూడా ఈ హోలీ పండుగ జరుపుకున్నారు.

MR.SPEAKER: Vijaya Rama Rao Garu, ప్రభుత్వం ఈ అంశంపైన స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పింది. స్టేట్‌మెంట్ అంటే అక్కడ జరిగిన సంఘటన, దానిపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం సభకు తెలియచేస్తారు. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తేనే కదా దానిపైన ఎటువంటి చర్య తీసుకున్నారనేది తెలిసేది. స్టేట్‌మెంట్‌ద్వారా ప్రభుత్వం తీసుకునే చర్యను తెలియచేయబోతున్నారు. Let them make a statement. స్టేట్‌మెంట్ ఇవ్వటానికి ప్రభుత్వం ముందుకువస్తే మీకు ఇబ్బంది ఏమిటి? స్టేట్‌మెంట్ అయినతరువాత మీరు సంతృప్తిచెందకపోతే అప్పుడు మాట్లాడవచ్చు, Not now. This is not proper. Let the Government make a statement.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: సి.ఐ.ను వెంటనే సస్పెండ్ చేయాలి.

మిస్టర్ స్పీకర్: కోర్స్ ఆఫ్ యాక్షన్ ఏమిటనేది స్టేట్‌మెంట్‌లో తెలుస్తుంది. దీంట్లో యాంబిగ్విటి లేదు. మీరు కొన్ని విషయాలు చెప్పారు. ప్రభుత్వం ముందుకువచ్చి స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు. I can agree. కోర్స్ ఆఫ్ యాక్షన్ ఏమిటనేది

స్టేట్‌మెంట్‌లో తెలుస్తుంది. You have to wait for the statement of the Government. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత If you are not satisfied, you have options. Let them make a statement. I am sorry, this is not a good practice. స్టేట్‌మెంట్ రాకుండా ఈవిధంగాచేస్తే ఎట్లా? I don't understand this. Harish Rao Garu, please go back to your seat. స్టేట్‌మెంట్ ఇస్తామన్న తరువాత కూడా ఈవిధంగాచేస్తే ఎట్లా? I made it very clear.

(అంతరాయం)

("తెలంగాణా మేధావులపై పోలీసు జులుం నశించాలి " అని టి.ఆర్.ఎస్. సభ్యులు నినాదించారు)

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, అపోజిషన్ లీడర్ నిర్ణయం కూడా పరిగణనలోకి తీసుకోండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు ): అధ్యక్షా, యూనివర్సిటీలో కొన్ని విషయాలు జరిగాయి. అక్కడ చాలా దారుణంగా, అవమానకరంగా వ్యవహరించారు. కొట్టటం టి.వి.ల్లో వచ్చింది. హోంమంత్రిగారు రేపు స్టేట్‌మెంట్ చేస్తామని అంటున్నారు. సిట్యుయేషన్ గ్రావిటీని అర్ధంచేసుకోవాలి. రేపు కాను, మధ్యాహ్నం టీ బ్రేక్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. వారిని సస్పెండ్‌చేయాలి. టి.ఆర్.ఎస్. వారికి ఒక విషయం మనవిచేస్తున్నాను. ఒక సి.ఐ. చేసినదానికి ఆంధ్ర సి.ఐ., తెలంగాణా ప్రజలనే సెంటిమెంట్స్ తీసుకురావటం మంచిది కాదు. సి.ఐ. చేసింది తప్పే. అక్కడ తప్పు చేసింది సి.ఐ. ఆంధ్ర, తెలంగాణా అనే పద్ధతుల్లో అనటం సరికాదు.

శ్రీ బొత్స సత్యనారాయణ: నిన్న జరిగిన సంఘటన మీద హోంమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. జరిగినదానిపై చింతిస్తున్నామని, తప్పుచేసినవారిని శిక్షిస్తామని అన్నారు. ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ పోలీసులు అనటం బాగోలేదు. అదేవిధంగా వారు ప్లేకార్డ్స్ పెట్టుకున్నందుకు కూడా అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాను. నేరం చేసినవారు అనండిగాని తెలంగాణా పోలీసులు, ఆంధ్ర పోలీసులు అనకూడదు.

MR.SPEAKER: Display of placards in the House is against the rules. It is not allowed. This is not good. For the solution of this issue, Government said that they would make a statement. This is not good. I request the members to kindly resume their seats.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, నిన్న హోలీ పండుగ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు అనుసరించిన దారుణ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. హోలీ పండుగ ఆడుతున్న మేధావులు, విద్యార్థులవద్దకు పోలీసులు వెళ్లి అనుసరించిన విధానాలు సభ్యసమాజం పూర్తిగా తలవంచుకునే పద్ధతుల్లో ఉన్నాయి. దానికి సంబంధించి సీరియస్‌గా చర్య తీసుకోవాలని అభిప్రాయపడుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రభుత్వం ఈ విషయంపై స్టేట్‌మెంట్ చేస్తుందని చెప్పాను.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. సభ్యులు "జై తెలంగాణా, జైజై తెలంగాణా" అని నినాదించారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి: సీరియస్ అంశం కాబట్టి ఈ రోజే స్టేట్‌మెంట్ చేస్తే బాగుంటుంది. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా పోలీసులు వేరు అనే పద్ధతి ఉండదు కాబట్టి ఆవిధంగా మాట్లాడకూడదు. ఏదేమైనప్పటికీ పోలీసుల చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తుందని చెప్పటం జరిగింది. I request the members to go back to their seats. Let the business continue. Vijaya Rama Rao Garu, Government will make a statement. We have to continue with the business. I request the members to resume their seats.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: సంఘటన జరిగి 24 గంటలు అవుతోంది. అందువలనే సి.ఐ.ను సస్పెండ్‌చేయమంటున్నాము. సస్పెండ్‌చేసి ఎంక్వైరీచేయమనండి.

మిస్టర్ స్పీకర్: ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం స్టేట్‌మెంట్‌ద్వారా అర్థమౌతుంది. స్టేట్‌మెంట్ ఇస్తే కోర్స్ ఆఫ్ యాక్షన్ అర్థమౌతుంది.

("We Want Suspension" అని ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. సభ్యులు నినాదించారు. )

MR. SPEAKER: I request the members standing near the Podium to get back to their seats. This is not proper, Vijaya Rama Rao Garu. దీంట్లో బేదాభిప్రాయం ఏమీలేదు. మీరు డిమాండ్ చేశారు, గవర్నమెంట్ స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు. Let the Government make a statement. I will talk to the Minister. But let the business continue. How can you go on like this? We have to continue with the agenda. వేరే విషయాలపైన కూడా చర్చించాలి కదా? Government has come forward. I request all the members to kindly go back to their seats. This is not proper.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: అన్యాయంగా విద్యార్థులమీద దౌర్జన్యకాండ, దమనకాండ చేస్తున్నారు. వారిని సస్పెండ్ చేయమంటున్నాము.

మిస్టర్ స్పీకర్: స్టేట్‌మెంట్‌లో what is the course of action అనేది బయటకు వస్తుంది.

(అంతరాయం)

ఉ.10.40

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వటానికి ముందుకొచ్చింది. మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత స్టేట్‌మెంట్‌లో వాటీజ్ ది కోర్స్ ఆఫ్ యాక్షన్ అనేది బయటికి వస్తుంది. ఆ స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దానిపైన మీ నిర్ణయం తీసుకోండి. అంతే కాని ఈ విధంగా చేయటం ఏమిటిది? ఐ యాం సారీ..... ఐ రిక్వెస్ట్ ఆల్ ది మెంబర్స్........ దయచేసి మీ మీ సీట్లకు వెళ్లండి. ఐ యాం రిక్వెస్టింగ్ ఆల్ ది మెంబర్స్ టు గో బ్యాక్ టు దేర్ సీట్స్........

**( స్పీకర్ పోడియం వద్ద నున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన గౌరవ సభ్యులు "తెలంగాణా మేధావులపై పోలీసుల జులుం నశించాలి". "తెలంగాణా మేధావులపై పోలీసుల జులుం నశించాలి". అంటూ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు.)**

దిసీజ్ నాట్ ప్రాపర్ ఫస్ట్ యు గో బ్యాక్ టు యువర్ సీట్స్. మీ మీ సీట్లకు దయచేసి వెళ్లండి....... ఐ యాం రిక్వెస్టింగ్ ది మెంబర్స్ టు గెట్ బ్యాక్ దేర్ సీట్స్.

**(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు తమ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు.)**

విజయరామారావు గారూ, మీ సభ్యులను వెనక్కు పిలిపించి వాళ్ల సీట్లలో కూర్చోమనండి.

(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు తమ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు.)

ఐ యాం సారీ. దిసీజ్ నాట్ ప్రాపర్. ది హౌస్ ఈజ్ అడ్జర్న్డ్ ఫార్ టెన్ మినిట్స్...

(సభ ఉదయం 10.41 గంటలకు వాయిదా పడింది.)

(స్వల్ప విరామం అనంతరం సభ ఉదయం 11.20 గంటలకు పునఃప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

****************

( ఈ దశలో – ఆంధ్ర పాలకుల కుట్రను ఆంధ్ర పోలీసుల దౌర్జన్యం, రాష్ట్ర పతి ఉత్తర్వులకు భంగం కలిగించే జీ.ఓ. నెం .72 ను వెంటనే రద్దు చేయాలి ... అని వ్రాసివున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ, అదే విధంగా ఉస్మానియా యూనివర్శిటీలో విద్యార్థులపై, మేధావులపై దౌర్జన్యం చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలంటూ టిఆర్ఎస్ పార్టీ సభ్యులు పోడియం లోకి వచ్చి పదేపదే గట్టిగా నినాదాలు చేశారు. )

## 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై (48-70)

**గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పదవరోజు**

**అభ్యర్థన నెం. XXVI (26) - ధర్మాదాయాల నిర్వహణ**

**అభ్యర్థన నెం. XL (40) - ప్రభుత్వ రంగ సంస్థల**

**అభ్యర్థన నెం. XXXVI (36) - పరిశ్రమలు, వాణిజ్యం**

**అభ్యర్థన నెం. XXXVII (37) - పర్యటన, కళలు,సంస్కృతి**

**అభ్యర్థన నెం. XXXIX (39) - సమాచార సాంకేతిక విజ్ఞానం,కమ్యూనికేషన్లు**

**అభ్యర్థన నెం. XXIX (29) - అడవులు,శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం**

**అభ్యర్థన నెం. XX (20) - కార్మిక, ఉపాధి**

(ప్రతిపాదించబడినవి)

MR. SPEAKER : All the Demands included in the agenda today are deemed to have been moved.

MINISTER FOR PANCHAYAT RAJ AND ENDOWMENTS, (SRI J.C. DIVAKARA REDDY) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 23,96,26,000/- under Demand No. XXVI (26) - Administration of Religious Endowments".

MINISTER FOR MINORITY WELFARE, FISHERIES AND PUBLIC ENTERPRISES, (MOHD. FAREEDUDDIN ) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.16,07,08,000/- under Demand No. XL (40) - Public Enterprises."

MINISTER FOR TOURISM, SUGAR, MAJOR INDUSTRIES, COMMERCE AND EXPORT PROMOTION ( DR. (MRS.) GEETHA REDDY) :

"That the Government be granted a sum not exceeding Rs.386, 97,88,000/- under Demand No. XXXVI (36) - Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs. 115,55,94,000/- under Demand No. XXXVII (37) - Tourism, Art and Culture."

MINISTER FOR MINES, GEOLOGY, INFRASTRUCTURE AND INVESTMENT AND INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS ( SMT. P. SABITA INDRA REDDY) :

"That the Government be granted a sum not exceeding Rs. 82,73,40,000/- under Demand No. XXXIX (39) - Information Technology and Communications."

MINISTER FOR FOREST, ENVIRONMENT, SCIENCE, TECHNOLOGY AND MINOR IRRIGATON ( SRI S. VIJAYA RAMA RAJU) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs..371,36,03,000/- under Demand No. XXIX (29) - Forest, Science, Technology and Environment. "

MINISTER FOR LABOUR, EMPLOYMENT AND HANDLOOMS AND TEXTILES ( SRI G. VINOD) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.156,39,02,000/- under Demand No. XX(20) - Labour and Employment."

MR. SPEAKER : Demands moved. Cut Motion Nos. 880 to 930 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

శ్రీ పి. శశిధర్ రెడ్డి ః ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు, మేధావులపై దౌర్జన్యం చేసి అమానుషంగా వ్యవహరించిన సిఐ ను వెంటనే సస్పెండ్ చేయాలి సార్ .

మిస్టర్ స్పీకర్ ః ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన సంఘటనపై ప్రభుత్వం ఈరోజు స్టేటుమెంటు ఇస్తామన్నారు. ముందు హౌస్‌ను స్టార్ట్ కానివ్వండి. రెగ్యులర్ ఎజెండా ముగిసిన తర్వాత I will ask the Home Minister to make a Statement. వారు ఈరోజే స్టేటుమెంటు ఇస్తారు. Today itself, the Government will make a Statement on the issue. ప్రభుత్వం స్టేటుమెంటు ఇస్తేనే గదా ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకుంటుందనే విషయం మీకు అర్థం అయ్యేది . మీరు ఒక పది నిముషాలు ఓపిక పట్టండి. దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి ః సార్, ఇది కేవలం ఒక తెలంగాణా జిల్లాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా వున్న విద్యార్థులకు సంబంధించిన విషయం . It is purely an attack on the students' community. ఇందులో ప్రభుత్వం పంతాలకు, పట్టింపులకు పోనవసరం లేదు. ఇది పూర్తిగా విద్యార్థి లోకానికి సంబంధించినది. మేధావి వర్గానికి సంబంధించినది. హోం మినిస్టర్‌గారిని స్టేటుమెంటు ఇవ్వమనండి, అయితే దానికంటె ముందు వెంటనే ఆ సిఐ ను సస్పెండ్ చేయమనండి, తర్వాత ఎంక్వైరీ చేయమనండి.

MR. SPEAKER : Let the Minister make a Statement. The Government has come forward to make the Statement today itself. How long it can go on like this ? మినిస్టర్‌గారు ఈరోజే స్టేటుమెంటు ఇస్తారు. మీరు ఈ విధంగా వ్యవహరిస్తే ఎలా?

శ్రీ పి. శశిధర్ రెడ్డి ః ఈ ఇన్సిడెంటు జరిగి 29 గంటలు అయింది, ఇంతవరకు సమాచారం సేకరించలేదా?

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు కూడా పోడియంలోకి వచ్చి – తప్పు చేసిన సిఐ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. )

MR. SPEAKER : Let the Minister make a Statement. స్టేటుమెంటు ద్వారా ప్రభుత్వం తాను ఏమి చేస్తుందో మీకు తెలుస్తుంది గదా . Le the Government come forward and make a Statement. That Statement will enlighten the Members as to how the action initiated. Unless the Statement is given, how it is possible? ప్రభుత్వం స్టేటుమెంటు ఇచ్చిన తర్వాత మీరు మాట్లాడండి.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, నా అభిప్రాయాన్ని అర్థం చేసుకోవాలని గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. Please, try to understand my opinion. నేను ఈ మధ్యాహ్నంలోపు ఈ విషయానికి సంబంధించి స్టేటుమెంటు ఇస్తాను. అన్ని విషయాలు అర్థం చేసుకున్నాను, ఈ విషయంపై అనేక మంది అభిప్రాయాలు విన్నాను. దీనికి సంబంధించి మేము తీసుకోబోయే యాక్షన్‌ను స్టేటుమెంటు ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తాను. అప్పుడు గౌరవ సభ్యులందరికీ అర్థం అవుతుంది. ఒకవేళ నేను తీసుకోబోయే యాక్షన్‌తో మీరు ఏకీభవించకపోతే, సంతృప్తి చెందకపోతే అది సరైనది కాదని మీరు చెప్పవచ్చు . ఈరోజు మధ్యాహ్నం 1.30 గంటల లోపు నేను స్టేటుమెంటు చేయబోతున్నాను. ఇతర విషయాలను, సమాచారాన్ని సేకరించి తగినటువంటి యాక్షన్ తీసుకుని, 1.30 లోపు స్టేటుమెంటు ద్వారా సభకు తెలియపరుస్తానని , ఆ విషయాన్ని సభ్యులు గమనించాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఈరోజు 1.30 లోపు స్టేటుమెంటు చేస్తామంటున్నారు కదా మినిస్టర్‌గారు,దయచేసి వెళ్లి కూర్చోండి.

(ఈ దశలో పోడియంలో వున్న టిడిపి సభ్యులు వెనక్కి వెళ్లి తమతమ సీట్లలో ఆశీనులయ్యారు. )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నిన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఆ సంఘటన జరగడం దురదృష్టకరం . Intellectuals ఉండే ప్లేస్ అది. యూనివర్శిటీలోకి పోలీసులు వెళ్లడం తప్పు . పోలీసులు వెళ్లాలనుకుంటే ముందు వైస్ ఛాన్స్ లర్‌గారి పర్మిషన్ తీసుకోవలసిన అవసరం వుంది. ఆ సంఘటన జరిగి 24 గంటలు పూర్తయినా ఇంకా సమాచారం సేకరిస్తున్నా మని అంటున్నారు జానారెడ్డిగారు. ఇంకా ఆలోచిస్తామంటే సరైనది కాదు. పోలీసులు ఎక్కడ తప్పు చేసినా యాక్షన్ తీసుకోవాలి. అక్కడ విద్యార్థులతోబాటు టీచర్స్, ప్రొఫెసర్స్, ఇంటలెక్చువల్స్ వున్నారు. వారిపై పోలీసులు దౌర్జన్యం చేయడం దారుణం, అమా నుషం, మేము దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం . ఇది రాష్ట్రం మొత్తం మీద స్ప్రెడ్ అయ్యే అవకాశం వుంది, అది జరగకముందే చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. మీ పోలీసులు చేసింది తప్పని prima facie గా establish అయిన తర్వాత కూడా ఇంకా మీనమేషాలు లెక్కబెట్టడం సరైనది కాదు. ఇమ్మీడియేట్‌గా ఆ సిఐ ను సస్పెండ్ చేయండి, తర్వాత ఎంక్వైరీ చేయండి, ఆవిధంగా చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఈరోజు స్టేటుమెంటు చేస్తామన్నారు కదా మినిష్టర్‌గారు.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, తమరి ముందు కూడా చెప్పాం, అక్కడ 144 సెక్షన్ లేదు, మరొక నిషేధాజ్ఞలు లేవు. ఏమీ లేకుండానే యూనివర్సిటీలో విద్యార్థులు, ప్రొఫెసర్స్ మీద పోలీసులు దాడి చేశారు నిన్న, వాళ్లేమో అరాచక శక్తులు కాదు. విద్యార్థులు, ప్రొఫెసర్స్, ఇతర మేధావులు, ఎక్స్-ఎంఎల్ఏ లు అందరూ కలిసి కూడా వంద మందికి పైగా లేరు. నిన్న అక్కడ హోలీ ఆడుతున్న మంది చాలా తక్కువగా వున్నారు. జరిగినటువంటి సంఘటన చూస్తుంటే, ఏదో మనసులో పెట్టుకుని , చెడు ఉద్దేశ్యంతో పోలీసులు వ్యవహరించినట్టు స్పష్టమవుతోంది. దానికోసమే ఆ సిఐ ఈ రకమైన పని చేశాడు, ఇమ్మీడియేట్‌గా అతన్ని సస్పెండ్ చేయండి. పోలీసులు ఎజిటేటర్స్‌ను కొడుతున్నారు , మేధావులను కొడుతున్నారు, ఎవరిని పడితే వాళ్లను కొడు తున్నారు, అటువంటపుడు మనల్ని వదలిపెడతారా సార్? పులిలాగా రుచి మెరిగిన తర్వాత ఎవ్వరినీ వదలిపెట్టరు సార్ వాళ్లు . అందుకే ఆ సిఐ ను వెంటనే సస్పెండ్ చేయండి. స్టేటుమెంట్ అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ ః స్టేటుమెంటులో మీకు course of action తెలుస్తుంది కదా ?

శ్రీ చాడా వెంకటరెడ్డి ః అధ్యక్షా, ఈ విషయం గురించి పొద్దున మీఛేంబర్‌లో సుదీర్ఘంగా చర్చించుకున్నాం . వైస్ ఛాన్స్ లర్ అనుమతి లేకుండా పోలీసులు ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలోకి వెళ్లి ఈ రకంగా విద్యార్థులు, మేధావులు, ఎక్స్-ఎంఎ ల్ఏ లపై దాడి చేసి, అతి దారుణంగా చొక్కాలు లాగి పట్టుకెళ్లి తీసుకెళ్లడం అన్నది పోలీసు జులుంగా మనం అర్థం చేసుకోవాలి. ఇది సెంటిమెంటుకు సంబంధించిన ఇష్యూ . మొత్తం విద్యార్థులందరూ కూడా ఆందోళనకు దిగుతున్న సందర్భంలో వెంటనే ఆ సిఐ ను , ఎస్ ఐ ను సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం .

ఉ.11.30

దీనిని జాప్యం చేస్తే సమస్య జటిలం అవుతుంది. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చిపోయే ప్రమాదం ఉంది. ఆంధ్ర గో బ్యాక్, తెలంగాణా పోలీస్ అనే సెంటిమెంట్సు మన శాసనసభలో కనిపిస్తున్నాయి. తక్షణమే సిఐని, ఎస్ఐని సస్పెండ్ చేయాలని, వారి మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావుః అధ్యక్షా, హోమ్ మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడో ఆ సంఘటన జరగలేదు, దూర ప్రాంతంలో జరిగింది కాదు. ఇక్కడే జంట నగరాలలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ

యొక్క దుష్పరిణామం ఇది. పోలీసు అధికారులు 72 జిఒను చూసి వారు అమోఘమైన నమ్మకంతో పేట్రేగి పోయారు. వారు ఏ భాష మాట్లాడారు? తెలంగాణా అంటే తోలు తీస్తామనడం ఏమిటి? మీ హోమ్ మినిస్టరు ఏమి చేస్తాడు? మీడియా వర్గాలను ఏమి చేయగలరు? మినిస్టరుగారి దగ్గర పూర్తి సమాచారం ఉంది......

( అంతరాయం)

హోమ్ మినిస్టరుగారు వెనుక ముందు ఎందుకు అవ్వాలి? వారి మీద తక్షణమే చర్య తీసుకోకపోవడానికి గల కారణమేమిటి? వారిని రక్షించవలసిన అవసరమేమిటి? వారిని సస్పెండ్ చేసి, వెంటనే ఎంక్వైరీ చేయాలి. విచారణలో దోషులుగా తేలిన తరువాత ప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వపరంగా చర్య తీసుకోవాలి. ఇది తెలంగాణా ప్రాంత మనోభావాలకు సంబంధించిన సమస్య.........

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మినిస్టరుగారు ఈ రోజు హౌస్ ముందు స్టేట్‌మెంట్ పెడతానని చెప్పారు. స్టేట్‌మెంట్‌లో కోర్స్ ఆఫ్ యాక్షన్, ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం ఉంటుంది. ఆ నిర్ణయమేమిటో తెలవకుండా ఇలా ఊహించడమెందుకు? ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు, మాటర్ ఆఫ్ అర్జంట్ పబ్లిక్ ఇంపార్టెన్స్‌ను బట్టి వస్తాయి. ఈ విధంగా యాక్షన్ తీసుకుంటున్నామని సభలో తెలిపే సాంప్రదాయం ఉంది........

( అంతరాయం)

విజయరామారావుగారు స్పీకర్ మాట్లాడేటప్పుడు ఏమిటి? ఒకసారి మాట్లాడుతుంటే నాన్‌స్టాప్ నడుస్తూనే ఉంటుంది. హౌస్‌ను ఆర్డర్‌లోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాను. మీరు కూర్చోండి. I don't know how to explain you - Vijayarama Rao garu. మీ వ్యూ పాయింట్ మీరు చెప్పారు. Certain things you have to understand. మీరు కూర్చోండి. I request all the Floor Leaders to understand. అతి ఇంపార్టెంట్ ఇష్యూ. రెండవ ఒపీనియన్ లేదు. స్పీకర్ ఛాంబర్సులో మాట్లాడాము. ఇక్కడ మాట్లాడిన తరువాత ఇంపార్టెన్సు బట్టి స్టేట్‌మెంట్ వస్తుంది. జరిగిన సంఘటన ఏమిటి? ఏమి యాక్షన్ తీసుకుంటుంది? తరువాత మీ మీ అభిప్రాయాలు చెప్పండి. In the Statement action taken by the Government will be there. Statement అయిన తరువాత you are definitely at your liberty. మీ అభ్యంతరం తెలపడానికి if there is anything you can express.

جناب سید احمد پاشاہ قادری ۔ جناب اسپیکر صاحب اس تعلق سے میں یہ عرض کرنا چاہتا ہوں کہ یہ تہوار کا معاملہ ہے ۔ یہ تہوار ہمیشہ ہی سے منایاجاتا ہے اور ہر سال یہ تہوار طلباء انتظامیہ سے اجازت لیکر ہی مناتے ہیں ۔ انتظامیہ کی اجازت کے بغیر پولیس یونیورسٹی کیمپس میں داخل ہوکر طلباء کو مارپیٹ کرتی ہے ۔ میں اور ہماری پارٹی مجلس اتحادالمسلمین اسکی مذمت کرتی ہے ۔ یونیورسٹی طلباء میں اس واقعہ کے بعد اپنے image کو لیکر شدید بے چینی پائی جارہی ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ سی۔آئی۔ اور سب انسپکٹر کو معطل کیا جائے اور طلباء کے ساتھ انصاف کیا جائے ۔ ہوم منسٹر صاحب پولیس سے گھبرا رہے ہیں ' پولیس اُن سے نہیں گھبرارہی ہے ۔ ہماری پارٹی مطالبہ کرتی ہیکہ اُن پولیس افسران کو معطل کیا جائے ۔

---

శ్రీ పి. శశిధర్ రెడ్డిః సర్, నేటికి సరిగా 20 సంవత్సరాల క్రితం యూనివర్సిటీ అధ్యక్షుడిని. 25 సంవత్సరాలుగా ఉస్మానియా యూనివర్సిటీతో సంబంధాలున్నాయి. ఎన్నో సార్లు ఆర్ట్స్ కళాశాల ముందు హాస్టల్సు నుండి వచ్చి హోలి పండుగ

రోజు, ఇతర పండుగలు చేసుకునే వారము. అప్పుడు పోలీసులు ఏనాడు జోక్యం చేసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ క్యాంపస్‌లో హోలీని ఏమైనా నిషేధం చేసిందా? యూనివర్సిటీలో విసి యొక్క పర్మిషన్ తీసుకొని పోలీసులు అక్కడికి వచ్చారా? చేతులలో మారణాయుధాలు లేకపోయినా, అన్‌లాఫుల్‌గా అసెంబుల్ కాకుండా ఉన్నా, విద్యార్థులను, జర్నలిస్టులను, మేధావులను హోలీ పండుగ చేసుకుంటున్న సందర్భంగా ఎటువంటి ప్రొవకేషన్ లేకున్నా సిఐ ఎందుకు చర్య చేపట్టారు? పంతాలు పోవలసిన అవసరం లేదు. మేధావి లోకానికి సంబంధించింది. ఇప్పటికి సంఘటన జరిగి 29 గంటలు అయింది. అతనిని సస్పెండ్ చేసి పెండింగ్ ఎంక్వైరీ చేయమని అడుగుతున్నాము. విద్యార్థుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉంది. మీరు, ఛీఫ్‌విప్‌గారు, ఈ దేశం యొక్క హోమ్ మినిస్టర్ శివరాజ్‌పాటిల్ అక్కడ చదువుకున్నారు. ఎంతో పేరున్న యూనివర్సిటీ. పోలీసుల చర్య వల్ల యూనివర్సిటీకి మచ్చ రాకూడదు. వెంటనే ఎస్‌ఐని, సిఐని సస్పెండ్ చేయాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, హోలీ పండుగ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు హోలీ పండుగలో పాల్గొన్న ప్రొఫెసర్సు, విద్యార్థులు, మాజీ శాసనసభ్యులు అనే విచక్షణ లేకుండా , ఏ రకమైన శాంతిభద్రతల సమస్య లేకున్నా, పోలీసులు జోక్యం చేసుకుని ఏకపక్షంగా లాఠీఛార్జీ చేసి ప్రొఫెసర్సును బట్టలు పట్టి లాగి అరెస్టు చేయడమనేది చాలా బాధాకరము. మూడ్ ఆఫ్ ది హౌస్ చూసి రాజకీయాలకు అతీతంగా స్పందిస్తున్నారు. కాబట్టి వెంటనే అక్కడున్న సిఐని, ఎస్‌ఐని సస్పెండ్ చేసి, చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: గౌరవనీయులైన మిత్రులందరూ మాట్లాడారు. 1, 2 సార్లు నొక్కి చెప్పడం జరిగింది. అక్కడ జరిగిన సంఘటనలో దురుసుగా, అనుచితంగా మాట్లాడిన అధికారులను రక్షించాలని ఈ ప్రభుత్వ ఉద్దేశ్యము కానేకాదు.
ఉ. 11.40

సార్, నేను చెప్పేది వారు వినాలి కదా!

(అంతరాయం)

సార్, వారు మాట్లాడేటప్పుడు నేను విన్నాను. నేను ఒక మాట ప్రభుత్వం తరపున చెబుతుంటే ఆ మాట వినడానికి వారికి ఓపిక లేదు. ఇది ఎక్కడి ధర్మం ? హోం మినిస్టర్ గారు రేపు ప్రకటన చేస్తానని అన్నారు. మూడ్ ఆఫ్ ది హౌస్ చూసి అందరి మాటలు విన్నతరువాత రేపు కాదు, ఈరోజే మధ్యాహ్నం 1.30 లోపలే స్టేట్‌మెంట్ చేస్తానని చెప్పారు. ప్రభుత్వం జాప్యం చెయ్యాలనే ఉద్దేశ్యం ఉంటే మధ్యాహ్నం 1.30 లోపలే స్టేట్‌మెంట్ ఇస్తామని ఎందుకంటారు? అది కూడా సమగ్రంగా ఆలోచించి వారు చర్య తీసుకున్నామని చెబుతారు. చెప్పిన తరువాత ఈ చర్య చాలదు, ఇంకొక రకంగా చర్య ఉండాలని భావించిన సభ్యులుంటే వారు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. నా ఉద్దేశ్యం ఏమిటంటే, కార్యక్రమాలను మనం నడుపుకుందాము. వారు చెప్పిన మాట వినడం జరిగింది, పత్రికలలో వచ్చిన మాట వినడం జరిగింది. కాబట్టి సంబంధిత అధికారుల నుండి సమాధానం సేకరించి మధ్యాహ్నానికి స్టేట్‌మెంట్ ఇస్తారు. స్టేట్‌మెంట్‌లో ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పడానికి అంగీకరిస్తున్నారు కాబట్టి ఎజెండాలో ఉన్న కార్యక్రమాలను నడిపించమని చెబుతున్నాను.

MR. SPEAKER: Between 12.30 to 1.30 the Minister would make a statement.

(INTERRUPTIONS)

స్టేట్‌మెంట్ చేస్తానని చెప్పారు. ఇంకొక గంటలోపల స్టేట్‌మెంట్ ఇస్తారు. స్టేట్‌మెంట్ చేసిన తరువాత మీరు మాట్లాడండి. అది సాంప్రదాయం, అది పద్ధతి. ప్రభుత్వం తీసుకున్న యాక్షన్ ఏమిటో స్టేట్‌మెంట్ ద్వారా తెలుస్తుంది. ఇప్పుడు

ఎట్లా తెలుస్తుంది? We have to wait for the Minister's statement. స్టేట్‌మెంట్ చేస్తానన్నారు కదా! అందరు ఫ్లోర్ లీడర్స్ మాట్లాడారు. మాట్లాడిన తరువాత ఒకటిన్నర లోపల్ స్టేట్‌మెంట్ చేస్తానని చెప్పారు.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

The Minister will make the statement. What is this? మీరందరూ డిమాండ్ పెట్టారు. The Government has come forward. స్టేట్‌మెంట్ ఈరోజే చేస్తారు. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత వేరే అభిప్రాయాలుంటే అప్పుడు చెప్పండి. I am sorry.

ఈ విధంగా అంటే ఎట్లా? This is not good. స్టేట్‌మెంట్ చేస్తానని అన్నారు. ఎజెండా స్టార్ట్ కానివ్వండి. మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ చెస్తారు. I request the Members. The matter is resolved అండి. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత you have your options. అప్పుడు మీ అభ్యంతరాలుంటే చెప్పండి. This is not the way.

స్టేట్‌మెంట్ అంటే ఏమిటి? The Government has to get the matter printed. చేసి, సభ్యులకు సర్క్యులేట్ చెయ్యాలి కదా! అరగంట పడుతుంది. ఆ లోపల మిగతా ఎజెండా స్టార్ట్ చేద్దాము. Government will give the Statement. స్టేట్‌మెంట్ అయిన తరువాత ........

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ సభ్యులు " జై తెలంగాణా, "జై జై తెలంగాణా అంటూ నినాదాలు చెశారు" )

I request the Members to kindly go back to their seats.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, అన్ని ప్రతిపక్షాలు గమనించాలి. ఉరిశిక్ష వేసేటప్పుడు ఆయన స్టేట్‌మెంట్ ఏమిటో అడుగుతారు. ఆ ప్రకారం ...

(అంతరాయం)

గౌరవసభ్యులందరూ వాళ్ల గమనించిన విషయాలు ప్రభుత్వానికి తెలియజేశారు. ప్రభుత్వం కూడా జరిగిన సంఘటనపై విచారాన్ని వెలిబుచ్చుతూ, ఆ విషయం పై ఎటువంటి చర్య తీసుకోవాలని చాలా సీరియస్‌గా ఆలోచిస్తుంది. అందుకు గాను అవసరమైన సమాచారాన్ని, అధికారులను పిలిపించి స్టేట్‌మెంట్‌ను తయారుచేస్తున్నారు. నేను ఈ స్టేట్‌మెంట్‌ని ఇచ్చిన తరువాత మాట్లాడాలి కాని ఈ విధంగా అంటే ఎట్లా? వారు ఒక ఎజెండా కొరకు మాట్లాడుతున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం. నేను గంటలో స్టేట్‌మెంట్ చేస్తాను. తీసుకున్న చర్య గురించి సభకు తెలియజేస్తాము. ఈ అయిదు నిమిషాల్లో మేము చెప్పింది చెయ్యాలి అనడం మంచిది కాదు. ఇది సరైనది కాదు. వాళ్ల ఏది డిక్టేట్ చేస్తే అది చెయ్యాలా? మేము ఎందుకు ఓపిక పడుతున్నామో మాకు తెలుసు, మీరు ఎందుకు అడుగుతున్నారో మీకు తెలుసు. ఇతర పక్షాలైనా అర్థం చేసుకోవాలి. నేను ఒక గంటలో స్టేట్‌మెంట్‌ని చేయబోతున్నాను. ఆ స్టేట్‌మెంట్‌ను వారు చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకొని చేస్తున్నాను.

(తిరిగి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: స్టేట్‌మెంట్ చేస్తానని అన్నారు. What is this? ఈ విధంగా we cannot continue. విజయరామా రావు గారు, kindly understand. స్టేట్‌మెంట్ చెయ్యాలంటే the matter is very clear. గౌరవసభ్యులందరికీ సర్క్యులేట్ కావాలి. హౌస్ స్టార్ట్ కానివ్వండి. Immediately, he will make a statement. స్టేట్‌మెంట్ వినకముందే ఈ విధంగా చెయ్యాలి, ఈ విధంగా చెయ్యాలని అనడం సరైనది కాదు. మీ డిమాండ్స్ పై స్టేట్‌మెంట్ ద్వారా తెలుపుతారు. రేపు కాదు, ఈరోజు ఈ క్షణమే స్టేట్‌మెంట్ రాబోతుంది. You have to co-operate I cannot say more than this. ఈరోజు

స్టేట్‌మెంట్ చేస్తానన్న తరువాత ఇంకేమిటి? There is no ambiguity.. అందరు ఫ్లోర్ లీడర్స్ మీ ఒపినీయన్స్‌ని తెలిపారు. Keeping that in view the Minister said. ఈరోజే స్టేట్‌మెంట్ చేస్తారు. స్టేట్‌మెంట్ అయిన తరువాతే కదా course of action ఉంటుంది. ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది, what is the action they have taken అనేది it can only come in the form of Statement. This is well-established norm. . ఇందులో డిలే లేదు. ఈరోజే చేస్తామంటున్నారు. మనం మిగతా ఎజెండా స్టార్ట్ చేద్దాము. వేరే ప్రాబ్లం లేదు కదా! మీరు స్టేట్‌మెంట్ కావాలంటే వారు వద్దని చెప్పడం లేదు కదా! వారు ఇస్తానని చెప్పారు. యాక్షన్ ఏ విధంగా తీసుకున్నారనేది స్టేట్‌మెంట్‌లో వస్తుంది. వాళ్లు ఏవిధమైన యాక్షన్ తీసుకున్నారో హౌస్‌కి తెలియకుండా ఎట్లా ఉంటుంది? మీరు ఫస్ట్ వినాలి. విన్నతరువాత మీ నిరసన కాని అభినందనలు కాని తెలపండి. This is an established practice. ఈరోజే స్టేట్‌మెంట్ ఇస్తారు. ఈవిధంగా you cannot get into the argument with the Chair. Everybody has agreed. The whole House is looking for the statement. మొత్తం హౌస్ కూడా స్టేట్‌మెంట్ కోసం చూస్తున్నారు. స్టేట్‌మెంట్ చెయ్యనివ్వండి. మీరు అడిగిన డిమాండ్స్ స్టేట్‌మెంట్‌లో ఉన్నాయా లేదా చూడండి. అప్పుడే కదా కోర్స్ అఫ్ యాక్షన్ అర్థం అవుతుంది. This is not proper. మీరు ఈ విధంగా అంటే ....

ఇప్పుడు హౌస్ ఆర్డర్‌లో లేదు. స్టేట్‌మెంట్ స్టార్ట్ అవుతుంది. దయచేసి మీ సీట్ల దగ్గరకు వెళ్లండి. ఈరోజే చేస్తామన్నారు. What is this? ఈరోజే స్టేట్‌మెంట్ చేస్తామన్నతరువాత .....

I cannot help you. This is not proper.

I request the Members once again to go back to their seats. Minister would make a statement. Kindly go back to your seats. Vijayarama Rao garu, you please advise your Members. ప్రభుత్వం ఇప్పుడు స్టేట్‌మెంట్ చేస్తామన్నారు. Thjis is not proper. స్టేట్‌మెంట్ ఇచ్చినతరువాత మీరు మాట్లాడండి.

ఉ.11.50

దయచేసి కూర్చోండి.

(తెలంగాణా ఆత్మాభిమానాన్ని కాపాడండి అంటూ టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

&(Interruptions)

మిస్టర్ స్పీకర్ః Dr. Vijayarama Rao garu please ask your members to resume their seats.

(తెలంగాణా ఆత్మాభిమానాన్ని కాపాడండి అంటూ టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యుల నుండి తిరిగి నినాదాలు )

(Interruptions)

You cannot go on hold the entire House for ransom like this.

(Interruptions)

ఇప్పుడు స్టేట్‌మెంట్ అయిన తరువాత మీరు ఏమి యాక్షన్ తీసుకుంటారో మీ ఇష్టం .

I am once again request you to please resume your seats. స్టేట్‌మెంట్ చేస్తామన్నారు . వారి స్టేట్‌మెంట్ కానీయండి. మళ్లీ ఒకసారి చెబుతున్నాను ఈ హౌజ్ ఫంక్షన్ కండిషన్‌లో ఉండదు.

(Interruptions)

It is very unfortunate.......

(Interruptions)

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 11.52 a.m. to meet again at 8.30 a.m. on Friday, the 17th March, 2006)